రవాణా సమాచార్

RAVAANA SAMACHAR

A TELUGU TRANSPORT MONTHLY

సంపుటి 5
సంచిక 1
జనవరి
1962

रवाणा समाचार

సాలు చందా ౩ రూపాయిలు

విడి 25 న.పై ప్రతి

THE PREMIER INSURANCE CO., LTD.,

H. O: MADRAS DIVISIONAL OFFICE: KAKINADA (A. P.)

BRANCH OFFICE: VIJAYAWADA

INDIA'S FOREMOST MOTOR INSURANCE COMPANY

FOR

1. Competitive Rates
2. Exclusive Benefit
3. Personal Service
4. Generous Settlement

For Motor Insurance & Agency Terms Contact:

R. RANGA RAO, DIVISIONAL MANAGER,

THE PREMIER INSURANCE CO., LTD.,

MOSQUE SIDE, MAIN ROAD,

KAKINADA

Grams: 'PREMLIFE'

Phone: 129 Office
242 Residence

For Safety

Protection

Prompt Settlement of Claims

Insure all your Motor Vehicles

With

The Motor Owners' Mutual Insurance Co., Ltd.,

H. O:- BELGAUM

Branch Office:
27-6-58 upstair,
BesentRoad, Governorpet,
VIJAYAWADA-2
Grams: 'MOTORISTS' Phone: 1078

Regional Office:
334, Thumbuchetty Street,
2nd floor,
MADRAS-1.
Phone: 4733

ఓమ్ శ్రీరామచంద్రాయనమః — ఓమ్ శ్రీశివాయగురవేనమః

రవాణాసమాచార్ ఐదవసంపుటి ఆవిష్కరణ సందర్భమున

ఆశీస్సు

కం॥ శ్రీలలితాప్రియపుత్త్రుఁడు
పాలితభక్తాన్వయుండు ప్రమథేశుండా
శ్రీలక్ష్మిగణపతి నిన్.
పాలించును శుభములిచ్చి భాస్కరరాయా॥

మ॥ హారికి న్రాణి సురార్చి తాంఘ్రియుగ విశ్వానంద సంధాత్రితాఁ
బరమానంద రసాశ్రుబిందువుల నీపై ప్రేమ యొప్పారఁ జ
ల్లి రమాదేవి సదాకృపామతిని జిల్లేపల్లి వంశాబ్జ! భా
స్కరరాయా! శుభభోగ సంపదలతో సాకున్ నినున్ ధాత్రిలో॥

ఆ॥ వె॥ భద్రకరుఁడు రామ భద్రుండు నీయుద్య
మముల ధాత్రిని విజయముగఁ జేసి
హితము నొసఁగుగాక నిటుల నీ మిత్రుండు.

కేతవరపు రామకృష్ణశాస్త్రి, విజయవాడ - గవర్నరుపేట.

ఫోన్ నెం. 1087

రవాణాసమాచార్

రవాణా విషయములను సమీక్షించు ఒకేఒక్క మాసపత్రిక.

కాంగ్రెస్ ఆఫీస్ రోడ్ :: విజయవాడ-2.

సాలుచందా **3** రూ. విడికాపీ **25** న.పై.

గడచిన నాలుగు సంవత్సరాలలోను మాతో సహకరించిన మా ఖాతాదార్లకు, రచయితలకు, చందాదార్లకు, పరిశ్రమదార్లకు, ప్రెస్ వర్కర్లకు, మా పత్రిక ఐదవసంపుటము వెలువడబోవు శుభసమయంలో

మా

శుభాకాంక్షలు.

ఇట్లు,
జిల్లేపల్లి భాస్కరరావు,
ఎడిటర్.
పబ్లిషర్, అండ్ ప్రింటర్.

1—1—1962
విజయవాడ.

సంపుటి 5

సంచిక 1

ఫోన్ నెం.

1087

రిజిష్టర్డ్ నెం.

A-103

రవాణాసమాచార్

ఆనరరీ ఎడిటరు

శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం.

విజయవాడ.

ఎడిటర్ . జల్లేపల్లి భాస్కరరావు

శ్రీ ప్లవనామ సంవత్సర మార్గశిర ఏకాదశి సోమవారం 1—1—62

ముదావహక ముహూర్తము

కాలంగడుస్తున్నకొద్దీ చరిత్రలో విషయాలు ప్రతిఫలిస్తూ పరివర్తన పొందుతూనే వుంటాయి. అనుక్షణం క్రొత్తదనాన్ని పరిశీలక కోణముల ద్వారా గమనించడమే అవుతుంది. తద్వారా ఫలితముల విశిష్టత అంచనాకట్టడం అందరినీ ఆకర్షించడానికి నాందికాగలదు.

పెరుగుతున్న ప్రపంచంలో కలుగుతున్న మార్పులకు అనుగుణంగా రోడ్డురవాణా ప్రాతినిధ్యం వహింపసాగింది. మొదటి ప్రణాళిక కాలంలో వ్యావసాయిక దేశమైన భారతావనిలో వ్యవసాయ పరిశ్రమ అభివృద్ధిపరచేందుకు అన్నివిధాల కృషిసాగింది. రెండో ప్రణాళిక కాలంలో అధిక ఆహారోత్పత్తి అంచనాలతృప్తితో వ్యవసాయ పరిశ్రమ విస్మరింపబడి లఘు పరిశ్రమలు, భారీపరిశ్రమలూ అభివృద్ధిచేసే పథకాలు పురోగమించినా, దాంతో తిండిగింజల కరువు తగిలి ప్రజలతృప్తికై ఇతరదేశాలనుండి దిగుమతులు తప్పనిసరిగా చేసుకోవలసివచ్చినప్పటికి విదేశ మారక ద్రవ్యం సన్నగిల్లిపోయింది. ఈ లోటు తీర్చేందుకు తగినంతగా ఎగుమతులు చేయలేకపోయేటప్పటికి లోటు లోటుగానే నిలిచి మూడవప్రణాళికలో ఈ అపస్వరాన్ని సరిదిద్దుకోవలసిన అగత్యమేర్పడింది. అంచేత ప్రణాళికావ్యయాన్ని కుదించి

[illegible]చును సాధ్యమైనంతవరకు తగ్గించి ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూ రోడ్లను, రోడ్డురవాణా పరిశ్రమను సాధ్యమైనంత భారీ యెత్తున అభివృద్ధి పరచి దేశంలో ముందు యేర్పడబోయే రవాణాఇబ్బందులను తప్పించేందుకు, ప్రణాళిక సిద్ధంచేయబడింది. అంటే మూడవ ప్రణాళికా సాంతంనాటికి మన దేశంలో చాలవరకు అన్ని [illegible] సాధ్యమైనంత ప్రయాణ సౌకర్యం [illegible] రోడ్లు వేయాలని తద్వారా నేటికై రవాణా అభివృద్ధిని సాధించాలని అంచనా చేయబడ్డది. అందునిమిత్తం 300కోట్లు పెట్టుబడి కేటాయించబడింది. అయినప్పటికీ ప్లానింగ్ కమీషన్ వారి అంచనా ప్రకారం రైల్వేల అభివృద్ధికి 754 కోట్లు కేటాయింపబడ్డది. ఏనాటికైనా రైల్వేరవాణాకు రోడ్డు రవాణాకు సమన్వయం సాధింపబడాలంటే గ్రామ గ్రామాలను కలుపుతూ వేయబడే రోడ్లపై రోడ్డురవాణా శకటాలు తిరిగి భారీపరిశ్రమలు లఘుపరిశ్రమలుగల పారిశ్రామిక ప్రదేశాలను చేరేందుకు వీలుకలిగివుంటే తక్కువశ్రమతో యెక్కువ ఫలితాన్ని విలువైన పద్ధతిమీద సాగించడానికి వీలవుతుంది. గనుల త్రవ్వకం, ఖనిజాలు బొగ్గులాంటి ముడిపదార్థాలను పారిశ్రామిక స్థలాలకు చేరవేసేందుకు రైల్వేరవాణా [illegible]గానో బాధ్యతవహించవలసియుంది. ఆ [illegible] నిర్వర్తించేందుకే దానిలో సాధింపబడే [illegible]లవట్లు తోస్తున్నది. నౌకావ్యాపారము [illegible]రవాణావంటి రవాణా పద్ధతులు అంత [illegible] అభివృద్ధిని సాధించి సౌకర్యాన్ని కలుగజేయకున్నవి. ఇట్లాంటి పరిస్థితుల్లో రోడ్డురవాణా మూడో ప్రణాళికాకాలంలో ప్రణాళికను దిగ్విజయంగా సాగించేందుకు ప్రజల సౌకర్యాన్ని యినుమడింపజేసేందుకు రోడ్డురవాణా ప్రస్తుతపు కేటాయింపును మించి సాగి తీరవలసిందే. మూడవప్రణాళిక రూపొందించే టప్పుడు ప్రణాళికాకారులున్నూ, నియోగ్య కమిటీవారున్ను ముందు చాలవరకు స్థానికుల రవాణా రోడ్డురవాణాద్వారా సాధింపవచ్చునని తెలియజేశారు.

ప్రభుత్వాలు దీన్నిగుర్తించి మూడో ప్రణాళికా కాలంలో రోడ్డు రవాణాపై పెట్టుబడి నధికతరం జేసి యితోధికలాభాన్ని సమకూర్చుకుంటారని ఆశిద్దాం. ప్రజాపాలకులుగా యీనాటి వరకు అధికారాన్ని చలాయించి తిరిగి ప్రజాప్రతినిధులమని చెప్పుకునేందుకు సమయాలకై యెదురుచూస్తూ ప్రజల ఓట్లను అర్థించబోయే అనేకమందికి ప్రజాసౌకర్యాలు గుర్తుచేయడం అతిముఖ్యమైన విషయం. ప్రతిపూరికి విద్యావసతి. వైద్యవసతితోపాటు సక్రమమైన రోడ్లు రోడ్డురవాణా సౌకర్యాలు యేర్పడడం యెంతో ముఖ్యం,

ఆంధ్రప్రదేశ్ నందు ఒకేఒక రవాణా సమాచార పత్రికగా గతనాలుగు సంవత్సరముల నుండి అనేక రకములైన ఒడుదుడుకులకు లోనవుతున్నప్పటికీ ప్రభుత్వసహకారం వున్నా లేకున్నా, ప్రజలఅభిమానంతో ముందడుగు వెయ్యాలని ప్రయత్నిస్తున్నాం. రవాణాపరిశ్రమదారులుఎప్పటి

మద్రాసు సిటీ ట్రాఫిక్

ఈమధ్య ఇండియన్ రోడ్సు అండ్ ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంటు అసోసియేషనువారున్నూ నేషనల్ సేఫ్టీయసోసియేషన్‌వారున్నూ మద్రాసు పోలీసు కమీషనరుగార్ని కలుసుకొని సిటీ ట్రాఫిక్ విషయాల్లో కొన్నికొన్ని సలహాల నిచ్చారు. (1) స్టేట్‌ట్రాన్స్‌పోర్టు బస్సులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుమధ్య ఆపబడటంవలన అడ్డదిడ్డాలుగా రోడ్డు మార్జిన్‌లో నిలబడడం వలనను ప్రవాహపరంపరగా సాగిపోయే యితర రవాణా శకటముల నడకకు అవరోధము కలుగుచున్నదని తెలియపరిచారు. దానికి సమాధానంగా కమీషనరుగారు రోడ్డు తగినంత వెడల్పు లేనందువల్ల యిట్లాంటి బాధ ఏర్పడుచున్నవని, సిటీట్రాఫిక్ డెవలప్‌మెంటు కమిటీ వారి దృష్టికి ఈ విషయం తేబడిందని చెప్పారు.

2. స్టేట్‌ట్రాన్స్‌పోర్టుబస్సులు టాక్సీకారులు ఆటోరిక్షాలు రోడ్డువెంట పోవు ప్రైవేటుకార్లను అడ్డదిడ్డంగా దాటి వెళ్లుచుండుటవలన ప్రైవేటు కారు ఓనర్లకు కార్లునడుపుట కష్టముగా వున్నదనీ తెలియపర్చినారు. ఇందుకు కమీషనరుగారు సెంట్రల్ స్టేషను ప్రాంతములో ఈ చిక్కు ముఖ్యముగావున్నదనియు దీన్ని నిరోధించుటకు స్టేట్ ట్రాన్స్‌పోర్టు బస్సులు ప్రయివేటుకార్లను సాధ్యమయినంతవరకు దాటివెళ్ళకుండా నడుపబడవలయుననియు ఈ విషయము స్టేట్ ట్రాన్స్‌పోర్టు డ్రయివర్లకు రిఫ్రెష్ తరగతులలో బోధింపబడునట్లు స్టేటుట్రాన్స్‌పోర్టు డైరెక్టరుగారు చెప్పివున్నారనియు టాక్సీలు, ఆటోరిక్షాల విషయంలో పోలీసు తగిన చర్య తీసుకుంటున్నదనియు యిలాంటి ట్రాఫిక్ వత్తిడిగల ప్రదేశములలో సందులద్వారా మళ్ళింపబడే కొన్ని రకముల శకటముల ప్రయాణమువలన పూర్తిగా ఈభాధ తొలిగిపోగలదని చెప్పారు.

3. మోటారు బండ్ల ప్రయాణ వేగము అధికముగా మద్రాసు పట్టణములో నుండుటవలన అనేక ప్రమాదములు సంభవించుచున్నవని

లాగా తగినంత అభిమాన గౌరవాలతో ముందడుగు వేసి మాకీ ఐదవ సంవత్సరములో అనుకున్న దానికంటే రెట్టింపుగా ప్రోత్సాహమిస్తారని ఆశిస్తున్నాము. ప్రభుత్వంవారు కూడ రోడ్లయందు రోడ్డురవాణాయందు యెట్టి శ్రద్ధతీసుకుని ప్రజలకు సౌకర్యాన్ని కలుగజేస్తారో అదేవిధంగా మా పత్రికకు కూడ తగినంత ప్రోత్సాహమిచ్చి అభివృద్ధి పథాలనందుకునేందుకు ఆశీర్వాదిస్తారని ఆశిద్దాం.

మాస్కోలో రవాణా

5 మిలియన్ల జనాభాతో మాస్కో నగరమున్నూ 7 మిలియన్ల జనాభాతో గ్రేటర్ మాస్కోపట్టణమున్నూ తులతూగుతున్నాయి. ఈ పట్టణాల్లో రవాణా సౌలభ్యాన్ని బస్సులద్వారాను ట్రాలీ బస్సులద్వారాను భూగర్భరైల్వేలద్వారాను (మెట్రో) ట్రాముకార్లు టాక్సీలద్వారాన్ను, యెక్కువగా సాధింపబడుచున్నది. సిటీ సోవియట్ ఆఫ్ మాస్కో సంస్థవల్ల ఈ రవాణా కార్యక్రమము సాధింపబడున్నది. కొంతమంది వ్యక్తులకు, కంపెనీలకు ప్రైవేటుకార్లు వున్నప్పటికి పబ్లికు సంస్థయైన సిటీ సోవియట్ ఆఫ్ మాస్కోవారివల్ల కలిగించబడే రవాణాసౌకర్యపు ఖర్చు తక్కువగా వుండుటవలన ప్రైవేటు మోటారుబండ్లు పెద్దగా వాడబడటం లేదు. ఈనాడు మాస్కోనగరంలో 5000 టాక్సీకార్లు 3000 బస్సులు 1500 ట్రాలీబస్సులు, 1000 ట్రాముకార్లు వున్నాయి. ట్రామువైర్లను పట్టణం మధ్యనుండి తొలగించి పల్లె ప్రాంతాలలో మాత్రమే నడపాలని చూస్తున్నారు. ఇన్ని టాక్సీకార్లున్నప్పటికి ప్రయాణీకులు కొంతకాలము యెదురుచూస్తేనేకాని టాక్సీలు దొరకటం కష్టం. బస్సుల్లోను ట్రాలీబస్సుల్లోను కండక్టర్లు వుండరు. బస్సులోనికి యెక్కేద్వారం దగ్గర టికెట్లిచ్చే ఆటోమేటిక్ మిషనొకటుంటుంది. రోడ్ల వెంట బండ్లు మనుషులు కుడిప్రక్కగా నడచి వెళుతుంటారు. ముఖ్యంగా రద్దీసమయాల్లో కూడ ట్రాఫిక్ సంజ్ఞలను పాటించి వీరు ప్రవర్తిస్తున్నట్లు తోచదు. క్రొత్తగా ఈ మధ్య ఈ

దాన్ని నివారించుటకు పోలీసువారు వేసే ట్రాప్‌లు అవివుండే చోట్లు సిటీడ్రయివర్లందరికి గమనికేకాబట్టి ఆయా ప్రాంతములలో మెల్లగా పోతూ మిగతాచోట వేగముగాపోతున్నారని యిట్టి దాన్ని నిరోధించుటకు ప్రచారనిరోధక యంత్రాన్ని వినియోగించాలని కోరారు. అందుకు కమీషనరుగారు ప్రమాదాల్లో వేగాధిక్యత కారణమని డ్రయివర్లను శిక్షించడం, అంత తేలికయిన పనికాదని దీన్ని సరిచేసేందుకు రాడారు యంత్రములు పోలీసువారి అధీనములోనికివచ్చిన తరువాత వీలౌతుందని చెప్పారు. డ్రయివింగు లైసెన్సుల విషయంలో తగినంతశ్రద్ధతో గమనించిన తరువాతనే లైసెన్సులివ్వబడుతున్నాయని కూడ కమీషనరుగారు చెప్పారు. అదే విధంగా రవాణా రద్దీ ప్రదేశాల్లో రోడ్డు సన్నగా వున్నచోట వత్తిడిని తగ్గించేందుకు తగినచర్యలు తీసుకోగలమని హామీయిచ్చారు.

సిటీ సోవియట్‌వారు 'రెంట్ ఎకార్ సర్వీస్' అనే పథకాన్ని యేర్పాటుచేసారు. అంటే 'గుత్తగా మనం' అన్నమాట. ఒక కారును 30 రూబుల్సు ఖర్చుపెట్టి 24 గంటలు వాడుకొన వచ్చును. మాస్కోలో 28,000 లారీలున్నవి. వీనివల్ల పట్టణంలో అధికభాగం సరుకులరవాణా సాగుతుంటుంది. ట్రాలీ బస్సుషెడ్లు 5 వున్నాయి. ఇందు ఒకసారి 250 బళ్ళు సర్వీసింగ్ చేయవచ్చును. ఒక్కొక్క ట్రాలీబస్సు రోజు మొత్తంమీద 300 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. ఇందు 40 సీట్లుంటాయి. కాని లోతట్టుగా 50, 60 మందిని నిలబెట్టేందుకు వీలుకలిగి వుంటుంది. పెట్రోలు బస్సయితే 60 మందినే మోస్తుంది. సిటీసర్వీసులకు ట్రాలీబస్సులు చాల వుపయోగకరంగా గుర్తించబడ్డాయి.

మాస్కోలో ట్రాములు 90 సెకండ్లకు ఒకటి తిరిగేది, ప్రస్తుతం 80 సెకండ్లకొకటి తిరుగుతోంది.

మాస్కోలో మెట్రో అనే భూగర్భ రైల్వే మార్గమున్నది. తగినంత భద్రతతో రక్షణ కలిగిన ప్రయాణాన్ని మనం చేయగలం. ఈ రైల్వే లైను పట్టణంలో అధికమైన ప్రయాణీకుల చేరవేతకు వినియోగింపబడుచున్నది. ఈ రైళ్ళువిశాలమైనవిగను, మోతలేనివిగనుపనిచేస్తే, ప్రజలయొక్క నివాసములనుండి ఈ మెట్రో ప్రయాణసౌకర్యం ద్వారా యితరప్రాంతముల బస్సుస్టాపులను చేరుటకు ప్రజలు అలవాటుపడివున్నారు. 55 స్టేషన్లతో 50 మైళ్ళ పొడుగున 18 జిల్లాలుగా విభజింపబడిన మాస్కో-పట్టణం ఈ మెట్రోరైల్వే లైను కలుపుచున్నది.

సర్వోదయరింగు అనే రేటుద్వారా 7000 కార్లు గంటకు నడుపబడతాయి. అట్లాగే మాయికోవకీ స్కేర్ ద్వారా 14,000 కార్లు గంటకునడుబడతాయి. 60 మైళ్ళ వేగంతో కార్లు మాస్కో-పట్టణం చుట్టూ యేర్పరుపబడిన రోడ్లపై తిరుగుతుంటాయి. సోవియట్‌రష్యాలో మాస్కో-లెనిన్‌గ్రాండ్ ట్రియను ఒకటిమాత్రమే వేగముగా పోతుంది. ఇతర రైళ్ళు నెమ్మదిగా నడుస్తుంటాయి. ప్రత్యేకంలుకు డైనింగ్‌కారువుండదు. ఒక్కటిమాత్రమే సప్లయిచేయబడుతుంది. సోవియట్ రైళ్ళలో సంగీతము బ్రాడ్‌కాస్టుచేయబడుతూవుంటుంది. ముఖ్యకేంద్రానికి చేరగానే ప్రయాణీకులకు హెచ్చరికగా ఆ పట్టణమందలి ట్రాఫికురూల్సు మేగఫోనుద్వారా చెప్పబడతాయి. పలుతావులందు నిరపాయకరమైన ప్రయాణములకు సంబంధించిన పద్ధతులు సినీమాలద్వారా తెలియచేయబడుతాయి. చిన్నపిల్లలకువిద్యతోపాటు ముఖ్యముగా పట్టణములలోను పల్లెలలోను రోడ్లవెంటనడిచే పద్ధతికూడ నేర్పబడుతుంది. మాస్కోలో యెక్కువగా రోడ్లవెంట కుడిచేతిమీద నడుస్తారు. అవసరమయిన కొన్ని కేంద్రాలలో యెడమచేతిపక్కకు మళ్ళించే విధానముకూడ యున్నది. మాస్కోలో ట్రాఫికులైసెన్సు ఇంటర్‌నేషనల్ సిస్టంమీదనే జరుపబడుతాయి. డ్రయివింగులైసెన్సులు 18 యేండ్లు దాటినవారికి చాల తీక్షణముగా పరీక్షచేసినతరు

ఆంధ్రప్రదేశ్ రోడ్ల అభివృద్ధి

జాతీయ జీవనాడులు అని రోడ్లను మనమీనాడు అభివర్ణించవచ్చును. దేశరక్షణ, కార్యక్రమాలు కొనసాగించేందుకు రోడ్లు ప్రధానమైనవి. అంతేకాక వుత్పత్తిని అమ్మకపుస్థలములకు చేర్చి సక్రమమైన వ్యాపారపద్ధతులపై అభివృద్ధిపరచేందుకు వ్యవసాయాన్ని పరిశ్రమను, వర్తకాన్ని ప్రయోగపరచింప జేసేందుకు రోడ్లు ముఖ్యము. మానవచైతన్యాన్ని పురికొల్పేందుకు యాత్రావిధానాన్ని పెంపొందించి దాని వలన దేశం మారుమూలల నున్న ప్రజలకు సాంస్కృతిక సంబంధాలను పెంపొందింప జేసేందుకు రోడ్లు యెంతగానో వుపకరించుచున్నవి. ఒక చదరపు మైలునకు హిందూదేశంలో 25 మైళ్ళు మాత్రమేను. ఆంధ్రప్రదేశ్‌లో 225 మాత్రమేను రోడ్లవసతి వున్నది. అభివృద్ధినందుకున్న అమెరికా, ప్రాన్సు, బ్రిటన్ లాంటి దేశాలతో పోల్చిచూస్తే మనదేశం చాల వెనుకబడి వున్నది. రైల్వే రవాణాకంటె ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డురవాణా వ్యాప్తి చెందినది. దానికి కారణము రోడ్డురవాణాద్వారా మారుమూలలనుండికూడా సరుకును యెట్టినష్టము లేకుండ శీఘ్రకాలంలో వసతియైన ధరకు సక్రమంగా చేరవేయుటకు తగిన అవకాశములు పెంపొందుటవలన రోడ్డు రవాణా వృద్ధిపొందినదని చెప్పవచ్చును. 1943లో ఛీఫ్ ఇంజనీర్ల సమావేశము జరిగి నాగపూర్ ప్లాన్‌ద్వారా 20 సంవత్సరములకు సరిపోవు కార్యక్రమాన్ని శాస్త్రీయపద్ధతుల పైన యేర్పరచినారు. దీనివలన ప్రతిగ్రామమునకు కనీసము 5 మైళ్ళ దూరము మించి రోడ్డువసతి యేర్పాటుచేయ్యాలని వుద్దేశింపబడింది. తరువాత ప్రజాప్రభుత్వ ప్రణాళికలద్వారా నాగపూర్ ప్లాన్ దృష్టిలో వుంచుకొని రోడ్ల అభివృద్ధి కార్యక్రమము కొనసాగింపబడింది. రెండవ ప్రణాళిక అంతానికి నాగపూర్ ప్లానుల్లో

వాతగాని యివ్వరు. డ్రయివింగులైసెన్సున్న ప్రతివారికి మోటారుబండ్లలోకలిగే చిన్నచిన్న దోషములను నివారించుకునేశక్తి కూడ అలవరుస్తారు. డ్రయివింగ్లులైసెన్సు, యిచ్చినప్పుడు ఆకుపచ్చటి బిళ్ళనొకటి యిస్తారు. అతడేదన్నా చిన్నతప్పుజేసిన దాన్నిమార్చి పసుపుపచ్చబిళ్ళ యిస్తారు. మాస్కోలో ట్రాఫికురూల్సుకు భిన్నముగా ప్రవర్తిస్తే 10 నుండి 25రూబుల్సువరకు ఫైనువేస్తారు. మాస్కోలో లైసెన్సువచ్చిన సంవత్సరంవరకు కారుతోలేవారు తమకొత్తదనమును తెలియపరిచే గుర్తు ఒకటి కారుకు వుంచవలసిన బాధ్యతవున్నది. దాన్నిజూచి యితర డ్రైవర్లు తగినజాగ్రత్తతో ప్రవర్తించే అవకాశమున్నది.

చెప్పబడిన విధానము చాలవరకు సాధించబడ్డది. క్రొత్త రోడ్లను పెంపొందించే పథకంతో బాటు దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే పథకంకూడ సాగినడిచింది. జాతీయధనం దుర్వినియోగం కాకుండ చెడ్డరోడ్లపై సాగే రవాణాకార్యక్రమా లకు ఖర్చుతగ్గేటట్లు మంచి రోడ్లు వేయబడ్డాయి. మట్టిరోడ్లమీద వెయ్యిపౌనులు మోసే యెద్దు బండి యీనాడు సిమెంటు రోడ్ల మీద నాలుగువేల అయిదువందల పౌనులు మోస్తూవున్నది, ధనభావంవల్ల ఈనాటికి అనేక కూడలి కేంద్రాలలో బ్రిడ్జిలు నిర్మింపబడివుండ లేదు. అలాంటప్పుడు ప్రజలు పడవలమీద పంట్లమీద తమతమ సామానును చేరవేసు కుంటూ కొన్నికొన్ని ప్రవాహాలు దాటుతు న్నారు. దీనిలో ప్రవాహవేగానికి తట్టుకోలేక ప్రమాదాలు సంభవించడంకూడ యేర్పడడం వల్ల వాటిని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకో బడుతున్నాయి. అంతేకాక యిలాటి ప్రమాదా లను తప్పుకొనేందుకు ప్రజలు చుట్టుదార్ల వెంట పోతున్నారు. అలా చుట్టి పోవడంవలన కాలం వృధా అవడమేకాకుండ డబ్బు అధికంగా ఖర్చ వుతుంది. ఈనాడు ప్రభుత్వము తనకున్న కొద్ది అవకాశంలో రోడ్లనిర్మాణము చెడిన రోడ్లను బాగుచేయుట వగైరా కార్యక్రమాలను సాగిస్తు న్నది. ఆంధ్రలో వున్నరోడ్డు డెల్టా యేరియాలో పూర్తిగా దెబ్బతినడంవల్ల వాటిని బాగుచేయ డంలోను, తెలంగాణాలో రోడ్లు తక్కువగా వున్నందున క్రొత్తరోడ్లు వేయటంలోను ప్రభు త్వము రెండు మూడు ప్రణాళికా కాలముల యందు నిమగ్నమై యున్నది. మొదటిప్రణాళి కలో 151 మైళ్ళ క్రొత్తరోడ్లు వేయబడి 7 పెద్ద బ్రిడ్జిలు కట్టబడి 338.86 లక్షల రూపాయలు ఖర్చుచేయబడగా రెండవ ప్రణాళికలో 342 మైళ్ళ రోడ్లు నిర్మింపబడి 5 పెద్ద బ్రిడ్జిలు కట్ట బడి 586.97 లక్షల రూపాయలు ఖర్చుచేయ బడ్డది. మూడవప్రణాళికలో 212 మైళ్ళ రోడ్లు వేయుటకును 15 పెద్ద వంతెనలు కట్టుటకును నిర్ణయించుకున్నందున 600 లక్షరూపాయలు అంచనా వేయబడ్డది. మొదట నాగపూర్ ప్లాను సత్ఫలితాల నిచ్చినందున ఆలిండియా రోడ్డు డెవలప్‌మెంటు ప్లాను తిరిగి రెండవసారి 20 సం వత్సరములవరకు మార్పుచేయబడినది. ఈ ప్లాను కాలంలో హిందూదేశం మొత్తంమీద 520 కోట్లు రోడ్ల అభివృద్ధికి ఖర్చుపెట్టాలంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 480 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయింపబడ్డది. తద్వారా వ్యవసాయ కంగా అభివృద్ధిచెందే ప్రతిపల్లెకు 1½ మైళ్ళ దూరంలో పెద్దరోడ్లు నిర్మింపబడుతున్నాయి. 1981 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిచదరపు మైలులోను 55 మైళ్ళ రోడ్లు వేయాలని అంచనా అభివృద్ధి దృక్పథంతో ఆంధ్రప్రదేశ్ రోడ్ల కార్యక్రమము ముందంజవేస్తూనే వున్నది.

బస్తీలో ఒకనాటి బస్సు ప్రయాణం.

రచన : రత్నం.

అది ఎండాకాలం. రాజారావును కడపనుండి విజయవాడకు ట్రాన్స్ఫర్ చేసి అప్పుడే వారం రోజులయింది. ఎండలు జోరుగా కాస్తున్నాయి. క్రిందకాళ్ళు, పైనతల మలమల మాడిపోతూ ఆ బస్తీలోని మనుష్యులనంతా కుతకుత కూడుడికి నట్లు ఉడకేస్తూ వున్నది.

రాజారావు ఆఫీసులో గుమాస్తాగాచేరాడు. ఎండతీవ్రతకు అలవాటుపడని శరీరం. కానీ ఏం చేస్తాడు పాపం! పొట్టను కాలికి కట్టుకొని ఏదో యింత గవర్నమెంటుఉద్యోగంచేస్తూ కాలాన్ని నెట్టేస్తున్నాడు. వుండటానికి యిండ్లేదొరకని ఆ బస్తీలో యేలాగయితేనేమి? ఒకనెల అడ్వాన్సుతో ఎలక్ట్రిక్ లేని ఒకచిన్నడాబాలో మకాం పెట్టాడు. ఇంతకూ రాజారావు అవివాహితుడే.

రోజురోజుకు ఎండలు బస్తీలో హద్దులేకుండా పెరిగిపోతున్నాయి. గుమాస్తాచాకిరిలో రావు రోజంతా ఫైల్సుతో కుస్తీపట్టి ఒకనాడు కాస్త విశ్రాంతి తీసుకుందామని సుశీల సౌభాగ్యత్వాన్ని వొలకబోసే కృష్ణానదికి వాహ్యాళికి వెళ్ళి చల్లటిగాలినిపీల్చి సేదతీర్చుకుందామని అతను ప్లాను వేసుకుని తిన్నగా వర్నరుపేట సెంటరుకువచ్చి బ్రతుకు జీవుడాయని సిటీబస్సు ఎక్కాడు. బస్సులో రద్దీచాలా జోరుగావుంది. నిలబడటానికే స్థలం గాని కూర్చోవడానికి స్థలంలేదు. అయితేనేం భగీరథ ప్రయత్నముచేసి కొద్దిగా సీటుచేసికూర్చున్నాడు రావు. ప్యాసింజర్లతో ఆ సిటీబస్సు కిటకిటలాడుతోంది. ఏలూరురోడ్డు సెంటరులో బస్సు ఆగింది. అప్పటికి ఫుట్ బోర్డుమీదకూడా జనం నిల్చున్నారు. అచ్చట బస్సు ఆగింది.

“ ఆ! ఎవరండీ? రండిబాబు! త్వరగారండి. బస్ స్టాండు. లీలామహలు. గవర్నమెంటుఆసుపత్రి! కాళేశ్వరరావుమార్కెటు” అంటూ కుర్రవాడు చావు కేకలు పెడుతున్నాడు.

బస్సులో ఒక ప్యాసింజరు “బస్సులో యింత రద్దీవుండగా ఇంకాఏమిటయ్యా! ఈ అరుపులు. ఊc! కదలనీ! ” అని కేకలుపెడుతున్నాడు.

యింతలో కండక్టర్ ఎలాగో రైటుఅన్నాడు.

అంతే. బస్సుకదిలింది. బాణంలాగ దూసుకపోతోంది. వాయువేగంతో బస్సు బస్సుస్టాండు వద్ద ఆగింది. బస్సులోకొంతరద్దీ తగ్గింది. అమ్మయ్యా! బ్రతుకుజీవుడాయని రావు వూపిరిగట్టిగా పీల్చి లోపల యెలా బస్సంతాకలియచూచాడు.

ఇంతలో కండక్టర్ టిక్కెట్! టిక్కెట్ అంటూ వచ్చాడు. రావు తన జేబులోని చిల్లరడబ్బులు తీసి కండక్టరు తోలుతిత్తిలోవేసి ఒక టిక్కెట్ కొన్నాడు.

ఎదురుగ స్త్రీలకు మాత్రమే అని వ్రాయబడి వున్నవైపు కన్ను సారించాడు రావు. ఆడవారు చాలమంది పిల్లలతో కూర్చుని వున్నారు. ఒక వైపు ఒక ముసలమ్మ ఒక అందాల బరిణ లాంటి అమ్మాయి, కూర్చుని వున్నారు. ఆ సుందరి యెవరోగాని ఆమెధరించిన మైసూరు సిల్కుచీర, వల్ వెయిట్ జాకెట్టు, బుగలమీద పసిడిఛాయ, మెడలో రింగుల రాళ్ళనెక్లెసు, చేతిలో లేడీ రిస్టువాచి, ఆకాటుకకళ్లు నుదుట తిరుచూర్ణకుంకుమబొట్టు, జడలోని సంపెంగలు, ఆసుందరి అందాలను అందరికి పంచిపెడుతున్నాయ్! ఆమెనిజంగా చెప్పాలంటే ఒక సహజ సుందరి.

బస్సు లీలామహల్ దాటి జెట్ విమానంలా హుంకారిస్తూ పోతున్నది.

రావు ఆమెను చూస్తూ నిర్ఘాంతపోయాడు! మానవుడనేవాడు నిజంగా కాపురంచేయవలసి వస్తే ఇటువంటి సహజసౌందర్యం, నిర్మలత్వం నిండిన వారినే వివాహమాడాలి! లేదా ఆజన్మ బ్రహ్మచారిగానే వుండిపోవాలి! లేదంటే జన్మ సార్థకతకు వేరే మార్గంలేదు! ఇంటిలోని ఇల్లాలే భర్తకు ఆదర్శజ్యోతి! ప్రతిభావంతమైన దీపకళిక నారియె నరులకు రత్నం! అని రావు ఊహా ప్రపంచపు అలలలో వూగులాడుతూ తన్మయుడవుతున్నాడు.

ఇంతలో కండక్టరు "హాస్పిటల్ యెవరండీ!" అన్నాడు! "ఎవరులేరా? సర్రైట్" అన్నాడు. మరల బస్సు కదిలింది. అంతరిక్షంలోని రష్యన్ రాకెట్టులాగా బస్సు మెలికలు తిరుగుతూ దూసుకపోతూంది? మరల రావు ఆ ప్రకృతి సుందరిని చూసి చూసి మురిసిపోతున్నాడు. ఇంతలో ఆ అమ్మాయి ప్రక్కనున్న ముదుసలి "అమ్మాయీ! రమాసుందరి! ఇక్కడే మనం దిగుదామా?" అంది ఆ సుందరి సరళకంఠంతో "అలాగే!" అమ్మమ్మ అంది. అదివిన్న రావులోని నిజంగ ఊహలు మరొక్కసారి నయాగరా జలపాతమంత యెత్తుకు పొంగి పరవళ్ళు తొక్కుతూంది. రావు ఊహాతీతంలోగాలి మేడలు చకచక కట్టేస్తున్నాడు.

ఇంతలో బస్సు మరొక్కచోట ఆగింది!

కండక్టరు! యెవరండీ? కాళేశ్వరరావు మార్కెట్టు! ఊఁ! త్వరగాదిగాలి అంటూ అరుస్తున్నాడు.

ఆ ముసలమ్మ "వుండు నాయనా! దిగుతున్నాను" అంటు రెండు చంక కర్రలు పట్టుకొని ముందుగా దిగింది. రావు రెప్పవాల్చక తదేక ధ్యానంతో ఆ మిఠారివైపే చూస్తున్నాడు! మరల కండక్టరు– "త్వరగా దిగాలి! దిగాలి! అని కేకలు పెడుతున్నాడు.

మరల ముసలమ్మ మరల గబగబా బస్సునెక్కి ఆ చిన్నిసుందరిని చంకలో పెట్టుకొని ద్వారపాలకుడిలా వున్న కండక్టరుతో "నాయనా! నిదానం! యీ అమ్మాయి రెండు కాళ్ళులేని కుంటిది! అంటు తిన్నగా బస్సునుండి రోడ్డు

మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ చట్టం, 1961 ముఖ్యాంశాలు

రచన : బి. రామమోహనరావు, బి, ఏ. బి. యల్.,

1. 5 గాని అంతకు పైనగాని వర్కర్లు పనిచేయు మోటార్ ట్రాన్స్‌పోర్టు సంస్థలకు ఈ చట్టము వర్తించును.

2. అయిదు కంటే తక్కువ వర్కర్లు పని చేయు సంస్థకు కూడా ఈ చట్టమును రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నోటీసుద్వారా అమలు పరుచుటకు అధికారమున్నది.

3. మోటార్ ట్రాన్స్‌పోర్టు సంస్థలు నడుపు వారు ఈ చట్టంక్రింద నియమించబడ్డ అధికారికి అప్లై చేసి సంస్థను రిజిష్టరు చేయించుకొనవలెను. అధికారియిచ్చు సర్టిఫికేటును(రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు) భద్రముగా నుంచవలెను.

4. రాష్ట్రమంతకు ఒక చీఫ్ ఇన్‌స్పెక్టరును నియమించుటకు రాష్ట్రప్రభుత్వమునకు అధికారము కలదు. వారిక్రింద అనేక ఇన్‌స్పెక్టర్లు పని చేయుదురు. వీరందరికి చెక్కింగ్ అధికారమున్నది.

5. ఇండియన్ పీనల్‌కోడ్, సెక్షన్ 21 ప్రకారం పై అధికారులందరు పబ్లిక్ సర్వెంట్సుగా లెక్క.

6. (Powers of Inspectors) చీఫ్‌ఇన్‌స్పెక్టర్‌గాని, యితర ఇన్‌స్పెక్టర్లుగాని, ఈ చట్టములోని అంశములను అమలుపెట్టుటకు తగు విచారణ, పరీక్షచేయు అధికారముగలదు. ఇందు నిమిత్తము మోటారు బండ్లను నిలుపుటకు అధికారముగలదు. ప్రతిడ్రైవరూ బండీని ఆపవలెను. అట్లు ఆపనిచో అది నేరముగా పరిగణించబడును.

7. మోటార్ ట్రాన్స్‌పోర్టు సంస్థలుగాని, అందు నిమిత్తం వుపయోగపడు పరిసరములుగాని, ప్రవేశించి ఇన్‌స్పెక్షన్ చేయుటకు

మీాదికి దింపి కూర్చోబెట్టింది. ఆ రెండు చంకకర్రలు దాపులోనే. ఆమాటలు విన్నంతలో, ఆ చూపులు చూస్తున్నంతలోనే రావుకు కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగింది. ఇంతవరకు తాను అంతులేక పొగడిన ఆ రమాసుందరి జన్మతా రెండు కాళ్ళు పోయిన కుంటి సుందరి! విధి ఆ సుందరి వైపు చూపిన ప్రళయతాండవం అది- రావు ఇంతవరకు ఊహాప్రపంచంలో నిర్మించిన గాలి మేడలు ఒక్కసారిగా 50 మెగాటన్నుల రష్యా బాంబు పడి నేలకూలి తునాతునకలైంది.

కండక్టరు ఇంతలో రైట్ అన్నాడు. రోడ్డు మీాదనున్న రెండు చంకకర్రలు రావునుచూసి హేళనగా నవ్వింది. నవ్వని ఆ చంకకర్రలను చంకన బెట్టుకొని ఆ ఊహాసుందరి ముఖాన చిరునవ్వు ఒలకబోస్తూ బస్సులో కదిలి పోతున్న రావును చూస్తూ చిన్నబోయిన ముఖారవిందంతో ఒక కన్నీటిబొట్టు రాల్చింది. ♦♦♦

కూడ అధికారమివ్వబడినది. అయితే సరియైన వేళలందే ఇన్స్పెక్షన్ చేయవలయును.

8. మోటార్ ట్రాన్స్పోర్టు వర్కర్సును పరీక్ష చేయుటకూ, రిజిష్టర్లను చూచుటకూ, స్టేటుమెంటు తీసికొనుటకూ, రిజిష్టర్లు సీజ్ చేయుటకూ, కాపీతీయుటకూ అధికారమివ్వబడినది.

9. ప్రతి మోటార్ ట్రాన్స్పోర్టు సంస్థ వారూ పై అధికారులు పై విధులు నిర్వర్తించుటకు తగు సదుపాయములు కల్పించాలి.

10. మోటార్ ట్రాన్స్పోర్టు వర్కర్ల ఆరోగ్య సంబంధమైన విషయములను చూచుటకు రాష్ట్రప్రభుత్వము క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్లను సర్టిఫైయింగ్ సర్జన్సుగా నియమించును.

11. (Canteens) 100 వర్కర్లు లేక అంతకు పైగా పనిచేయు సంస్థలలో కేంటీనులను సంస్థాధికారులు ఏర్పాటుచేయవలెను.

12. (Rest Rooms) మోటార్ ట్రాన్స్పోర్టు వర్కర్లు రాత్రులందు వుండవలసివచ్చినచో ఆయా సంస్థాధికారులు వారికి తగు విశ్రాంతి స్థలములను ఏర్పాటుచేయవలయును.

13. (Uniforms) వర్కర్లకు- డ్రైవర్స్, కండక్టర్సు లైన్ చెకింగ్ స్టాఫ్, సంస్థాధికారులు Uniforms ఏర్పాటుచేయవలయును.

14. యూనిఫారమ్స్ (Washing allowance కూడా ఇవ్వవలెను.

15. రాష్ట్రప్రభుత్వము నిర్ణయించినవిధముగా Medical facilities ఇవ్వవలెను. First aid సదుపాయములుకూడా చేయవలెను. (సశేషము)

శ్రీ గానుగపాటి రాధాకృష్ణమూర్తి.

యువకుడు చక్కగా నటించగలడు. దుర్యోధన పాత్ర హెచ్చుగా కృషిచేసి అనేకప్రదర్శనలిచ్చి మన్ననలందాడు. యయాతి, కార్తవీర్యార్జునుడు, విజయవర్మ లాంటి యితరపాత్రలు నటించాడు. ఇతని అభివృద్ధి నాకాంక్షిద్దాం!!!

విజయవాడ ప్రిన్సిపల్ డి॥ మునసబుకోర్టులో—

S. C. 448 / 61

వాది- శ్రీ లక్ష్మీ కాఫీ అండ్ జనరల్ స్టోర్సు విజయవాడ.

ప్రతివాది— సనపల లక్ష్మణరావు సా॥ అమలాపురం.

వాదిఖాతానుబట్టి దావాదాఖలు చేయగా ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది 20-1-62 వ తేదీకి వాయిదా వేసినారు గాన ఏమైనా ఆక్షేపణలున్నచో వాయిదారోజు వుదయం 10 గంటలకు సదరు కోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొననిచో పరోక్షమందు కోర్టువారు తీర్మానించెదరు.

సర్వా నాగేశ్వరరావు,
వాదితరఫు అడ్వోకేటు.

కారుప్రయాణం కోశమద్రి



సీరియల్ నవల

(గత సంచిక తరువాయి)

పద్మమనసు పరిపరివిధాల పరిపరి అనుభవాల మధ్య యిబ్బంది పడిపోతుందనే చెప్పాలి. లోకమంటే తెలియనప్పుడు ఆమె హృదయానికి హత్తుకుపోయిన అభిమాన సాంప్రదాయికపు అనుభూతి ముద్రలమధ్య నిశ్చలంగా యీనాటికి చెరిగిపోకుండ నిలచివున్నది ఒక్క బిచ్చాలు మాత్రమే. ఈ మధ్య ఆమెకు అనేక మందితో పరిచయం కలిగినప్పటికి ఆమెలో చైతన్యాన్ని బిచ్చాలు రూపొందించినంత ప్రశస్తంగా యితరు లెవ్వరు ఆమె హృదయాన్ని ఆకర్షించలేక పోయారు.

సాంప్రదాయ సిద్ధంగా భర్తతో కాపురం సాగిస్తున్న పద్మ ఈ నూతన జీవితంలో గమనిస్తున్న అనుభూతి సౌందర్యాన్ని బిచ్చాలుతోయే లౌకికానుభూతి లేకుండ తాను సాగించిన స్నేహం, దాని మాధుర్యంతో జమ కడితే పాత అనుభూతిని తిరిగి పొందుతున్నానా అన్న విధంగా భావించడం మొదలు పెట్టింది. విజ్ఞానవతియైన పద్మ విషయ పరిశీలన చేయగల మనస్సుతో ప్రతి భావాన్ని తరచితరచి అవగాహన చేసుకోవటంలో బిచ్చాలు కొలబద్దగా తయారయ్యాడు.

ఆ నాడెందుకో ఆమె అనుకోకుండానే వుత్తరం వ్రాయడం మొదలుపెట్టింది. చలంగారి ఉత్తరాల పోకడలో స్థల విరామం చూచుకుంటూ సాగించే ఆమె భావన కాలానుగుణ్యముగా కదలి బిచ్చాలు వైపునకు మళ్ళింది. దాంతో బిచ్చాలుకే ఉత్తరం వ్రాయటానికి సాహసించింది.

ప్రయత్న పూర్వకంగా ఒక ఆత్మ మరొక ఆత్మనుగూర్చి పరిశోధన సాగించినా, పోరాటం సాగించినా రెండవ ఆత్మ కదిపూటిగాను మరోవిధంగాను అర్థమవుతూ ప్రారంభించింది. పురుషుడు తన నిత్య జీవితంలో విభిన్న రుచులమధ్య సాగిపోతూ విషయాల్ని స్త్రీ గమనించినంత సున్నితంగాను, దీర్ఘంగాను గమనించలేక పోవచ్చు. కాని అతనికి [illegible] జీర్ణమైపోతూనే వున్నై. బిచ్చాలు తన వ్యాపారాన్ని సరళంగా సాగిస్తూనే పద్మనుగూర్చి ఒక్కనాడైనా ఊహించలేకపోయాడు.

పద్మవద్దనుండి అతనికి వచ్చిన ఆనాటి వుత్తరం ఆతనిలో కొంత కలవరాన్ని కలిగిం

చింది. వుత్తరమంటే దాంట్లో మరేం మమకారాలు, సాకారాలు లేవు. అవి కొత్త సంవత్సరపు అభినందనలు. అయినా అందంగా ఒక ఆడదానిచేత వ్రాయబడి అందులోను పద్మలాంటి ప్రియమైన స్త్రీ వద్దనుండి రాకరాక వచ్చిన సందేశం. ఒక్కసారిగా బిచ్చాలును పూర్వస్మృతులలోనికి లాక్కెళ్ళింది.

జీవితంలో అనుభూతులు గతంలో జరిగితే అవి కలలుగా · ముందుకాలంలో కనిపించటం కూడ సహజం. అయినా మధురానుభూతి హృదయ మమకారంతో జోడింపబడి తిరిగి వూహింపబడినప్పుడు అప్పటికప్పుడే సాగుతున్న దానిలో సంబరాన్ని కలిగిస్తున్నది.

అవి సంక్రాంతి రోజులు. అసలు' కాలం మహిమో లేక ఆ రోజుల మహిమో కొంత ఊహించటానికి మేధస్సు, కష్టపడ్డ యదార్థానికి దగ్గరగా సాగిపోతూ వుంటుంది. అందులోను బస్తీ జీవితం కంటె పల్లెటూరి ప్రతిభ ఈ కాలములో విలాసాల కాలవాల మవుతుంది.

చలిమంటలు, సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, బంతిపూలు, గంగిరెద్దు మేళాలు, కుప్పనూర్పిడి, ధాన్యపురాసులు, హరిదాసు సంకీర్తనలు, దేవాలయ ప్రభాతసేవలు, కోడి పందెములు బిచ్చాలు మనస్సులో నూతన చైతన్యాన్ని రేకెత్తించినై. అనుభూతి ముద్రలు అతగాడ్ని ఎంతదూరమో తీసుకొనిపోయి పద్మ తాను కలిసి చిలిపితనంగా చిందులేస్తూ చిన్నతనంలో చేసిన అల్లరి గుర్తుకొచ్చింది. దాంతో అతని మనసు ఆమె వునికిని అన్వేషించింది. కళ్ళు విప్పి చేతనున్న అభినందనలు పదేపదే చదువుకుని మనసారా పద్మకు కృతజ్ఞత తెలిపాడు. (సశేషం)

మా ఖాతాదారులకు డీలర్లకు అభిమానులకు నూతన సంవత్సర మా శుభాకాంక్షలు.

యంత్రములతో వ్యవసాయం చేయుటకు

రష్యన్ డీసెల్ ట్రాక్టర్లను వాడండి.

ఆహార కొరతను తీర్చండి! విదేశీ మారకం ఆదా చేయండి!

ఇవి అనుకూలమైనవి, చౌక - నమ్మకమైనవి. అన్ని పనులకు బాగా ఉపయోగపడును. డి. టి. 14 బి. 14 నుంచి 18 హార్సుపవరు. టి. 28. 28; నుండి 32 హార్సుపవరు బైలారస్ ఎం. టి. జడ్. - 5 ఎల్ 40 నుంచి 45 హార్సుపవరు

ప్రతిట్రాక్టరుతో ఒక సెట్టు స్పేర్సు మరియు టూల్సు ఉచితముగా సప్లయి చేయబడును.

బుల్ డోజర్ బ్లేడును టి. 28 మరియు బైలారస్ ట్రాక్టర్లకు అమర్చవచ్చును.

పై ట్రాక్టర్లకు అన్నిరకముల వ్యవసాయ పనిముట్లను మేము సప్లయి చేయుదుము.

స్పేర్సుకు, సర్వీసింగుకు గ్యారంటీగలదు.

వివరములకు :

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్,

పి. బి. 396, గూడవల్లివారి వీధి, విజయవాడ-2.

బ్రాంచి:- సుబేదారుపేట, నెల్లూరు.

ఫోన్ : 1199 Crams : AGRICULT.

అయ్యంకి వారికి భగవద్గీత బహుమతి.

సరస్వతీ సామ్రాజ్య జ్ఞాన యజ్ఞ సంఘము వారు స్వామి చిన్మయానంద విరచిత భగవద్గీతా గ్రంథసంపుటములు నాలుగింటిని, శ్రీ చిన్మయానందులవారిచేత శ్రీ అయ్యంకి వేంకటరమణయ్య గార్కి బహుమతీ ప్రదానము చేయించిరి. ఆ పవిత్ర గ్రంథములమీద శ్రీ చిన్మయానంద స్వామివారి స్వహస్తములతో ఈక్రింద విధముగా ప్రశంసా వాక్యములను వ్రాసి, పుష్పమాలతో శ్రీ వెంకటరమణయ్యగారిని అలంకరించి, కరతాళధ్వనుల మధ్య ఆ గ్రంథములను వారికి బహుమతిచేసిరి. శ్రీ చిన్మయానంద స్వామివారు వ్రాసిన ప్రశంసా వాక్యములు, "మీ రింతవరకు చేసిన బాషాసేవకు సాధించిన ఫలితములకు అభినందనములు—ముందు చేయు మీ కృషికి సత్ఫలితములకు ఈ దివ్య గ్రంథము దోహదమొసగుచు, తగిన ఉత్సాహమును అవిరళముగా ఒసంగు గాక—"

శ్రీ వేంకటరమణయ్యగారు సభక్తితోను వినమ్రతతోను బహుమతిని స్వీకరించిరి.

<u>సరస్వతీ సామ్రాజ్య ఆశయములు—కార్యక్రమము</u>

శ్రీ ప్రణవానందస్వామివారి ఆజ్ఞానుసారము శ్రీ అయ్యంకి వేంకటరమణయ్యగారు సరస్వతీ సామ్రాజ్య ఆశయముల నిట్లు వివరించి చెప్పిరి.

"సరస్వతీసామ్రాజ్య వైభవము సర్వజగత్కల్యాణ సంధాయకము. సరస్వతీదేవి ఉపాసన యనగా విద్యారాధన జ్ఞాన సముపార్జనము. సాహిత్యరచనలను సంగీత శాస్త్రాభ్యాసమును తదితర కళలను ప్రోత్సహించి ఆదరించి పెంపొందించుట సాహిత్యసమారాధనము. అది సకలజనుల కాచరణీయము. ప్రతిమానవుడు తాను తరించి సోదరమానవుల తరింపచేయుటకన్న పవిత్ర కార్యము లేదు.

"నేను చిన్నతనమందే గ్రంథముల రూపమున సరస్వతీ దేవిని ఆత్మానుసంధానము చేసికొన్నాను. అప్పటినుండియు సరస్వతీ సేవ

శ్రీయుత
అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారు

గ్రంథాలయోద్యమాన్ని వారు హిందూదేశమందు ముఖ్యంగా ఆంధ్రావనిలో నడిపించారు. ప్రకృతి చికిత్సల వ్యాప్తికి కృషిచేశారు. దివ్యజ్ఞాన సమాజ సభ్యులు. భారత స్కౌటు దళాలకు కొన్ని సంవత్సరాలు నాయకత్వం వహించి పనిచేశారు. సరస్వతీ సామ్రాజ్య కార్యక్రమాలకు ప్రోత్సాహమిచ్చి సాగిస్తున్న విజ్ఞాన దురంధరులు. వీరికి డెబ్బదిపండ్లు నిండినవి. యీ నాటికి వీరు యువకులా అన్నంత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారు. నిరాడంబర జీవితాశయాలతో ప్రజాసేవ చేస్తున్న ప్రముఖులు. భగవంతు డాయురారోగ్యములనిచ్చి కాపాడుగాత.

చేయుట - సరస్వతీ రూపుల నారాధించుట సరస్వతీ సదనములగు గ్రంథాలయముల నెలకొల్పుట స్వతస్సిద్ధముగా అలవాటైనది. ప్రతి వ్యక్తి ఒక చిన్న సరస్వతీ సామ్రాజ్యము; ప్రతి అక్షరము గ్రంథము సరస్వతీ స్వరూపము. ఇన్ని సామ్రాజ్యముల కూడికయే మహా సామ్రాజ్యముగా ఏర్పడి లోకకళ్యాణమునకు తోడ్పడ గలదు.

1936 సం॥న బరోడా మహారాజు గాయక్వారు శాయాజీగారికి షష్టిపూర్తి మహోత్సవము జరిగినప్పుడు వారికి "సరస్వతీ సామ్రాజ్య రమారమణ" యను బిరుదము నిచ్చితిమి. అప్పటి నుండి ఈనామము బహిర్గతమైనది. అయితే 1950 సం॥న నా షష్టిపూర్తి సందర్భమున ఆ సామ్రాజ్యమును శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారు వ్యాఖ్యానించిరి. పిమ్మట 1956 సం॥న శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి షష్టిపూర్తి మహోత్సవమునాడు శ్రీ మాధవరాయశర్మగారు దేవీ తత్త్వమును వివరించుచు సరస్వతీ సామ్రాజ్య గ్రంథమును వ్రాసి వారికి కృతి నిచ్చిరి. నా సప్తతి పూర్తి మహోత్సవము గుడివాడలో ఈయేడు జరిపినప్పుడు సరస్వతీ సామ్రాజ్యముయొక్క స్వరూప స్వభావములను గూర్చి గ్రంథమును శ్రీ కాకాని నరసింహారావుగారు వ్రాసిరి. నా కోరికలకు రూపకల్పన చేసినందులకు వీరిర్వురకు కృతజ్ఞుడను.

"మానవుల నెల్లర విద్యావంతులుగను జ్ఞానవంతులుగను చేయుట విధ్యుక్త ధర్మము-సర్వతోముఖ విశ్వకళ్యాణమునకు తోడ్పడగల జ్ఞాన భక్తి కర్మవైరాగ్య సాధనలను బోధించు పవిత్ర గ్రంథములను పఠించు పరమార్థమును సాధించుటయే పురుషార్థము. అనగా సోమరిపోతులైన గ్రంథకీటకములు కష్మనిగాదు. కళారాధన ప్రకృతి ఆరాధన. ప్రకృతి ఆరాధన భగవదారాధన. భగవదారాధన మానవ తరణోపాయము.

ఆత్మానుభూతినంది సర్వమానవులు సోదరులని గ్రహించి - సర్వమతములు భగవత్సాన్నిధ్యమునకు గొనిపోవునవేయని తెలిసికొని - మానవులయందణగి మణగియున్న అనంతమైన శక్తులను లోకకళ్యాణమునకై విజృంభింపజేయుటయే సరస్వతీ సామ్రాజ్య పరమాశయము. ఇందున్యూనాధిక్యతలు లేవు - విశ్వమొక కుటుంబము. ఈ కుటుంబీకులందరు ప్రేమానురాగములతో మెలగుచు కళోపాసన చేయుచు పవిత్రమైన జీవితమును గడపి - ఆత్మక్రీడారతులు కావలయును - అదియే సత్యము, శివము, సుందరము - ఇట్టి సదుద్యమముయొక్క వ్యాప్తికై తోడ్పడుచున్నందులకు ఎల్లరకు కృతజ్ఞుడను."

—♦ స్వామి శివశంకరుల ఆశీర్వాదము. ♦—

శ్రీ స్వామి శివశంకరులు సరస్వతీ సామ్రాజ్యము సుస్థిరము కావలయునని సరస్వతీ దేవిని ప్రార్థించిరి. పరమ పూజ్యులు, పవిత్రులు, తపస్సంపన్నులు అయిన ఇరువురు స్వాముల దీవనల నందిన ఈ సంస్థకు మహోజ్జ్వలమైన భవిష్యత్తు కలదని దీవించిరి.

—♦ వందన సమర్పణము ♦—

అనంతరము ఆంధ్రశాసన మండలి ఉపాధ్యక్షులు సిరీస్ కంపెనీ అధిపతులు శ్రీ జి. ఎస్. రాజుగారు సభాధ్యక్షులకు - ప్రారంభకులకు - ప్రసంగములుచేసిన శివశంకరస్వామికి, శ్రీ ముక్త్యాల [illegible], శ్రీ కాకాని నరసింహారావుగారికి సంగీత కచేరిచేసిన శ్రీ కాకాని సుబ్బరాయశర్మగారికి నిడుముక్కల శేషగిరి అమ్మగారికి వందన సమర్పణజేసిరి. హాలునొసంగిన కృష్ణాజిల్లా రైసుమిల్లర్సు అసోసియేషను వారిని ప్రత్యేకముగా అభినందించిరి. **

సర్వోదయ వేదిక !

ఓటర్ల సంఘములు - అధికార స్వీకరణము

ఢిల్లీ లోక్ సభకు విజయవాడ నియోజక వర్గమునుండి

ఎన్నికకు నిలబడిన అభ్యర్థి

ఉప్పులూరి రామశాస్త్రి ఏడవనివేదిక

(గత సంచిక తరువాయి)

శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణయ్యగారు ఖద్దరు సంస్థాన ధర్మకర్త.

శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణయ్యగారు ది 27-12-1895 తేదీన జన్మించిరి. శతాబ్దములుగ జీర్ణించిన ఆంగ్లమానస తత్వంవలన భారతదేశమునకు ముప్పు వాటిల్లినదని ఆయన 1917 సంవత్సరములోనే తెలుసుకొనెను. తన జీవితము యొక్క కుదురుబాటుకు యత్నించపూనుకొనెను. ది 1-8-1920 తేదీన గాంధిమహాత్ముని ఉద్యమములో కాలిడెను.

మహాత్ముడు ప్రారంభించిన ఉద్యమము గ్రామవాసముయొక్క అనుభవ గుర్తింపు లేకుండ సాగింపబడుచున్నదని తెలిసికొని 1921 సంవత్సరములో ఆయన గ్రామవాసమేర్పరచుకొని అన్నవస్త్రముల ఉత్పత్తితో కూడిన నిర్మాణ కార్యక్రమ పరిశోధనలు ప్రారంభించెను. సమిష్టి కుటుంబములో ఒకడుగా ఉన్న ఆయన కుటుంబముతో గల అనుబంధము విషయమై నిర్దుష్టమైన నిశ్చయములు చేసికొనెను. గ్రామ అనుబంధముగల కార్యక్రమములు సాగించవలెనని కాంగ్రెసు శాసనాతిక్రమణ సంఘమువారికి 1922 సంవత్సరంలో ఒక ప్రణాళికను అందించెను. ఆ సంఘములో స్వర్గీయ సి. ఆర్. దాసు, మోతీలాల్ నెహ్రూ, విఠల్ భాయి పటేలు, లాలా లజపతి రాయ్, సి. రాజగోపాలాచార్యులు మొదలగు ప్రముఖులు కలరు. వీరు ప్రణాళికను ఆలకించిరి. కాని ఆంగ్లమానస పుత్రులైనందున గ్రామ అవసరములను వీరు గుర్తింపలేక పోయిరని గ్రహించెను. 1924 సం॥లో గాంధిమహాత్ముడు ఇందుకు పూనుకొనవలెనని యత్నించెను.

తన స్వంత ధోరణిలో అణు స్వరూపమున మాదిరి కార్యక్రమము సాగింపనెంచి ది 18-4-1927 తేదీన ఖద్దరు సంస్థానము స్థాపించెను. ఈ సంస్థకు వ్యక్తిగా ఆస్తి హక్కులు కోరని 35 సంవత్సరములు వయస్సు దాటిన గృహస్థులు ధర్మకర్తగా ఉండవలెనని నిశ్చయించెను. ఇట్టి అర్హతతో ఆయన ధర్మకర్తగా వుండి ఖద్దరు సంస్థాన కార్యక్రమము నేటికిని నడుపుచున్నాడు. ప్రజా శాసన సభ్యునకు ఇట్టి అర్హత ఉండుట అవసరమని ఆయనయొక్క ప్రబోధమై యున్నది. “ ’ గుప్త రక్త పరీక్షతో ఇట్టి అర్హతా నిరూపణము జరుగవచ్చునని ఆయన గుర్తించెను.

1929 సం॥లో గాంధిమహాత్ముడు ఖద్దరుసంస్థానమునకు విచ్చేసిరి. ఖద్దరు సంస్థానముయొక్క స్థాపన వివరములను వారు తెలిసికొనిరి; శ్లాఘించిరి. రు 1116/– లు కానుక అందుకొనిరి.

1932 సంవత్సరములో స్థానిక ప్రముఖ న్యాయవాదియు, సహకార బ్యాంకు అధ్యక్షులును అయిన శ్రీమాన్ శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు ప్రపంచ శాంతికి ఖద్దరు సంస్థాన కార్యక్రమము పునాదియని ప్రకటించిరి. ఖద్దరు యజ్ఞముతో ప్రపంచశాంతి కార్యక్రమము ప్రారంభమయ్యెను. హరిజన సమస్యకు కార్యక్రమ మేర్పరిచెను.

పై కార్యక్రమమును వర్తింపజేసి తన స్వరాజ్య దినపత్రికను ఒక ఆశ్రమముగా మార్చెదనని 1932 సం॥లో ఆంధ్రకేసరి స్వరాజ్యపత్రిక సంపాదకీయములో ప్రకటించెను. ఖద్దరుసంస్థానము ఆంధ్రకేసరియొక్క పరిశోధనశాల అయ్యెను.

1933 సంవత్సరంలో ప్రపంచశాంతికి ఈసూత్రములను వర్తింపచేయవలెనని లండన్‌లో జరిగిన ప్రపంచఆర్థికసభ కోరబడెను. ఇందునుగురించిఎంతో ప్రబోధంజరిగెను. ఈసూత్రములు అమలులోకిరాక తప్పవని 1933 సంవత్సరంలో జవహర్‌లాల్‌నెహ్రూగారు బ్రహ్మాండమైన వ్యాసమును ప్రకటించిరి.

ఖద్దరుసంస్థాన ధర్మకర్తృత్వం స్వీకరించి ప్రపంచశాంతికి తోడ్పడమని 1933 లో గాంధీమహాత్మునికి ఖద్దరుసంస్థాన ధర్మకర్తృత్వబాధ్యత అర్పించబడెను. ఖద్దరుసంస్థాన ఆదర్శములు తన ఆదర్శములు ఒకటేనని గాంధీమహాత్ముడు దీవించెను. శ్రీ గొల్లపూడి శీతారామశాస్త్రి (స్వామి సీతారాం) గారిని తన దూతగా ఏర్పరచిరి ఖద్దరుసంస్థానకార్యక్రమముతో సన్నిహితమయిన సంబంధము ఏర్పరచుకొని యెంతో పరిశీలన జరిపిరి. తన కార్యక్రమమును ఖద్దరు సంస్థానం కాంగ్రెసుకు అందించెను. 1934 బొంబాయి స్పెషల్‌కాంగ్రెసుసభలో వస్తుమార్పిడి విధానమును శ్రీ ప్రకాశంపంతులుగారు చర్చకు తెచ్చిరి.

ఖద్దరుసంస్థానము సూచించిన ఆర్థిక సిద్ధాంతములపై ఆర్థికవేత్తలఅభిప్రాయములనుకోరుతూ బహుమతి వ్యాసములకై 1935 సంవత్సరంలో మహాత్ముడు హరిజన్ పత్రికలో ప్రకటించెను. 1936 లో తిరిగి ప్రకటించెను.

ఖద్దరుసంస్థానమునకు ఆంధ్రకేసరి పెట్టనికోటగా నిలబడిరి. గ్రామశిస్తులు ధాన్యంలో వసూలుచేయాలని ప్రకటించిరి. 1937 లో ఖద్దరుసంస్థాన కార్యక్రమం ప్రపంచశాంతికి పునాదియని ఆచార్య జె. సి. కుమారప్పగారు శ్లాఘించిరి. శ్రీ ప్రకాశంపంతులుగారు రెవిన్యూమంత్రిగాయున్నపుడు ఖద్దరుసంస్థానం అందించిన ప్రణాళికలననుసరించి గ్రామపునాదితో అభివృద్ధిజరుగవలెనని ఎన్నియో కార్యక్రమములు నడిచెను. భూమిశిస్తు ధాన్యరూపేణా తీసుకొను సూత్రముపై 1938 సంవత్సరములోడిలాంగులో జరిగిన గాంధీసేవాసంఘ సమావేశములో ఒకఉపకమిటీ ఏర్పడి ఎంతోకృషి జరిగెను. ఆ కమిటీలో రాజేంద్రప్రసాదు, కుమారప్ప, కిశోరిలాల్, గంగాధరరావు దేశపాండే సభ్యులుగ వుండిరి.

1935 సంవత్సరములో గాంధీమహాత్మునకు భగవద్గీత భాష్యం అందచేసి గాంధిసేవాసంఘమును అహింసాసేవాసంఘముగా మార్చునట్లు

చేసెను. 1940 సంవత్సరములో ఖద్దరుసంస్థాన సూత్రమును జోగన్నపాలెం గ్రామంమీద ఆంధ్రకేసరి వర్తింపచేసి ఋజువుచేసిరి. గ్రామ నివేదిక అందుకొనిరి.

ఖద్దరుసంస్థానముయొక్క విధానమును అణు స్వరూపములో బస్తీమీద వర్తింపచేయుటకు విజయవాడ అన్నదానసమాజంద్వారా యత్నించబడెను. ఈవివరములు తెలిసికొనిసంతసించిగాంధి మహాత్ముడు తానుకుంటివాడుగవున్నను, ఈజయ మునువీక్షించుటకు దొర్లుకుంటూ వచ్చి విజయవాడలో వ్రాలెదనని ఆంధ్రకేసరికి1941లో తెలిపియుండిరి. ఈ సూత్రములకు సేవాగ్రాములోను, నల్వాడి ఆశ్రమములోను, వినోబాజీ ఆధ్వర్యమున పరిశోధనలు ప్రారంభించిరి.

ఖద్దరుసంస్థానముయొక్క అణుస్వరూపకృషిని విస్తరింపచేయుటకు 1942–1943 సంవత్సరములలో వైస్రాయి కోరబడెను. ప్రముఖనాయకులు పరిశీలించి ప్రపంచశాంతికి యిదియే పునాది యని తెలిపిరి.

మత కుల నిర్వచనము జరిగినది. వర్ణగుర్తింపుతో బాధ్యతలు ఏర్పరుపబడినవి. ఖద్దరుసంస్థాన స్మృతి ఏర్పడినది.

1945 లో వీరి విజయవాడ పరిశోధన విశ్వవ్యాప్తం కావలెనని గాంధిమహాత్ముడు ప్రకటించెను. ఈ ప్రకటన వల్లనే గాంధీతత్వ విరోధులకు రాజ్యం వప్పగించి ఇంగ్లీషువారు వెళ్లిరని వీరు నమ్ముచున్నారు. అహింస మన జాయంటు సొత్తుఅని మహాత్మునితో ఒక గొప్ప తగాదా పెట్టుకొనెను. అది దేవాసుర సంఘర్షణ వంటిదయ్యెను.

1946 లో మహాత్మునికిని, ఆంధ్రకేసరికిని వచ్చిన తగాదాలో ఈయన ఒక మధ్యవర్తిగా ఏర్పడి సఖ్యతజేసెను.

1946 లో ఆంధ్రకేసరి మద్రాసు ప్రధాని అయినప్పుడు ఖద్దరుసంస్థానం అయిదు ప్రణాళికలు అందించెను. అవి ప్రభుత్వస్థాయిన అమలు జరిగెను. నేటి పంచవర్ష ప్రణాళికలు ఆ ప్రణాళికల ఆధారముతోనే రూపొందింపబడినవని చెప్పబడుచున్నది.

ది15-8-1947 తేదీన స్వరాజ్యం యేర్పడింది. దరిమిలా ఎంతో కృషి చేయబడినది. గ్రామ తత్వం ప్రకటించబడింది. ఇన్‌స్లేషను ప్రతిఘటించబడింది. ఇందుకు సంబంధించినపుస్తకములు ప్రకటించబడినవి. ఆంగ్లమానససంతానం కృషి వలన గ్రామఇండియా దారితప్పిపోయినదని తెలిసికొని ది 15–9–1947 తేదీన భారతప్రధానికి రిజిష్టరునోటీసు యివ్వబడెను. తన ప్రధానత్వం వదులుకోమని నిరూపింపబడెను.

ది 2–10–47 తేదీన గాంధిమహాత్మునికి విజ్ఞప్తి పంపబడెను.

1948 సం॥ లో శ్రీ జె. సి. కుమారప్పగారి ఆధ్వర్యమున అగ్రేరియన్ కమిటీవారి విచారణ జరిగెను. ఇన్‌ఫ్లేషను గ్రంథం ప్రకటించబడెను.

ది 3-3-1949 తేదీన ఆంధ్రకేసరి పార్లమెంటులోయిచ్చిన ఉపన్యాసములో పరిపాలనలో జరుగుచున్న లోట్లు సర్దుబాటు కానలెనని హెచ్చరించిరి..

విద్యావిధానమును సరిదిద్దుటకు 1950 సం. లో గ్రామవిశ్వవిద్యాలయ చిత్తుచట్టము రూపొందించబడెను. తిరుపతి విశ్వవిద్యాలయము యిం

దుకు రెసిడెన్షియల్ గురుకులముగా ఉన్నత శిక్షణ గఱపుటకు ఆంధ్రకేసరి తలపెట్టెను. ఇన్ ప్లేషను నిర్మూలన యత్నములు నిరూపింపబడెను.

1952 సం|లో ఆంధ్రరాష్ట్ర సంపాదన నిమిత్తం అహింసా సేనానిగా యేర్పడి తన కార్యక్రమము ప్రకటించెను. ఈనాటి అపసవ్యపాలనా విధానమును సవరించుటకు సూచనగ కొన్ని సివిల్, క్రిమినలు కేసులు నడుపబడెను. రివిన్యూ-జ్యుడిషియల్ విధానము ప్రతిఘటించబడెను.

1953 సం॥ లో ఆంధ్రకేసరి కర్నూలు ప్రభుత్వమునకు గ్రామాధారముగ నడుపదగిన ప్రణాళికలు అందజేయబడెను. నీరా గ్రామ స్వరాజ్య అనుబంధము యేర్పడెను.

ప్రకాశం గారి మద్రాసు స్కీములకును, నేటి పంచవర్ష ప్రణాళికలకును సామ్యంలేదని తేల్చి చెప్పబడెను. ప్రకాశంగారి స్కీములు స్వయం పోషకతను రూపొందించేవిగాను, పంచవర్ష ప్రణాళికలు కొనుగోలు శక్తిని పెంచేవిగాను అన్వయింపబడెను.

ది 29-9-54 తేదీని ఆంధ్రదేశ నిర్మాణ కార్యకర్తల గాంధి విలాస్ తీర్మానం ద్వారా ఉచితమైన అభిప్రాయం యివ్వబడెను.

ది. 20-10-54 తేది గవర్నరు ఉపన్యాసము 16 పేరా దాఖలా ప్రకటన జరిగింది. భారత సంవిధానము 40 వ ఆర్టికల్ వర్తింపుకు పూనిక జరిగింది.

ఖద్దరు సంస్థాన ధర్మకర్త ఒంటరిపోటరుగా తన కృషిని ప్రారంభించెను. ఎనిమిది ఓటరు సఫేదుపత్రములు ప్రకటింపబడెను. ఆంధ్రకేసరితో ధర్మకర్త లండన్ ప్రయాణాము వాయిదా వేయబడెను. గ్రామ పంచాయితీకి పన్నులు యిచ్చుటకు తీర్మానించుకొనెను. జప్తులు, వేలములు భరించెను. ఎన్నో కష్టనష్టములు భరించెను. దాని పర్యవసానముగా నెం. O. ఎ. 498/58 రు దావా నడుస్తున్నది.

– 1956 సంవత్సరములో ఉపరాష్ట్రపతికి దేశములోని అన్ని పరిస్థితులు సమక్షములో స్పష్టముగా విశదీకరింపబడెను.

1957 సం॥ లో ఆంధ్రకేసరి దివంగతులైరి. సందిగ్ధావస్థ యేర్పడెను. ప్రకాశంపార్టీగా గ్రామ ఇండియా ప్రణాళికను ప్రకటించెను. గ్రామ పంచాయితీలకు బాధ్యతలు అప్పగించు విషయంలో జరిగిన నిర్ణయములకు సంతసించి ది15-8-59 తేదీన శ్రీ జవహర్ లాల్ నెహ్రూకు విజ్ఞాపన పంపెను.

పంచాయతీ నడక దారి తప్పుచున్నదని అనేక వ్యాసములలో హెచ్చరించెను. వీరిని గురించి సాధు సుబ్రహ్మణ్యంగారు ది25-11-60 "గ్రామస్వరాజ్యం" పత్రికలో విపులంగా వ్రాసిరి.

పార్లమెంటు ఎన్నికలకు నిలబడి ముందు కార్యక్రమం నడపాలని ఇప్పటి రాష్ట్రపతికి ది. 22-6-61 తేదిన విన్నపము చేయబడెను. ఆంధ్రకేసరి వీరపూజ కార్యక్రమము ప్రారంభించబడినది.

ఖద్దరు సంస్థాన అణుస్వరూపనడక మరింత కట్టుదిట్టములతో నడుపుటకు ఏర్పాటు చేయబడెను. వర్తింపు పరిశీలన జరిగి జయప్రదమైన తరువాత ప్రయోగము ఆరంభించిన సంస్థగా దీనిని గుర్తెరుగాలి. నిరుద్యోగం లేకుండా స్త్రీ పురుషుల మనుగడకు బాల్యమునుంచి అంతము వరకు ఈడువారీగా ఉండవలసిన శిక్షణను నిరూపించిన ఆచార్యుడు ఈయన. (సశేషం)

ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ రూల్సు

(గతసంచిక తరువాయి)

26. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో సిటీ పోలీసు కమీషనరుగారిచేత నిషేధింపబడిన ఏ బజారునందైనను కసరతు నిమిత్తము గుర్రములను రౌతులు తీసుకొని పోరాదు. కాని గుర్రములను వెంటనడుస్తూ తీసుకొని వెళ్ళుటకు తగిన రోడ్లపై అట్లు చేయవచ్చును.

27. ఏ డ్రయివరుగూడా సరియైన సిగ్నల్ యీయకుండా తాను నడిపే బండిని వెనుకకు పోనియరాదు.

28. ఏ మోటారు బండి నడుపు డ్రయివరయినను అనవసరంగా బల్బు హారనుగాని, కరంటు హారనుగాని పదేపదే మ్రోగింపరాదు. అట్లాగే పొగ దట్టంగా వదులుతున్న బండ్లను పబ్లిక్ స్థలములలో వాడరాదు.

29. ఏ బండితోలు డ్రయివరయినను బండి కదలనప్పుడు లోని కెక్కనీయరాదు. అట్లే దిగనీయరాదు. ప్రయాణీకులు దిగుటకు బండ్లను రోడ్డు మార్జిన్ చివర ఆపిన తరువాత మాత్రమే దిగునట్లు చూడవలెను. ఏ బండిని రోడ్డుమధ్య మెల్ల మెల్లగా అటునిటు కదుపుచు రోడ్డు వెంట పోవు యితర రకముల ప్రయాణ శకటములకు, ప్రయాణీకులకు అభ్యంతరము కలుగజేసి వారి నడకను తప్పు దారిని పట్టించరాదు.

30. ఏ బండితోలు డ్రయివరయినను రోడ్డు మధ్య బండినాపి యెవరితోనూ యెట్టి విధమైన సంభాషణలు చేయకూడదు.

31. ఎవరయినను రోడ్డుమధ్య బండినాపి బండిలోనికి సామానులను తీసుకొనరాదు. అట్లే బండియొక్క పొడుగును మించి యితర ప్రయాణీకులకు రోడ్డువెంట పోవునపుడు అపాయము కలుగజేయునట్లు పొడుగాటి వస్తువులను బండిలో వేసుకొని తీసుకొని పోరాదు. బండ్లమీద మాత్రము ఒక అడుగు ఎక్కువ పొడుగు వుంచి వస్తువులను మోసుకొని పోవచ్చును.

33. ఏ వ్యక్తి అయినను తాను తోలు బండికి చక్రములనుదాటి ఆరంగుళముల వెడల్పు వరకు మాత్రము పెంచబడిన వైశాల్యములో జాగ్రత్తగా కట్టబడి అదుపు చేయబడిన విధానముతో సామానులను తీసుకొని వెళ్ళవచ్చును.

23. ఏ వ్యక్తి అయినను తాము నడుపు శకటములయొక్క చక్రములు జారిపోవుచున్న స్థితిలో బండ్లను నడుపరాదు.

34. నాల్గు చక్రములు కలిగిన బండ్లపై మినహాయించి యితరబండ్లపై ఏ వ్యక్తి అయినను 20 అడుగుల పొడుగుగల లోయ్యావస్తువులను మించి తీసుకొనిపోరాదు.

బ్రతుకు తెరువుకు పనికొచ్చే పుస్తకాలు.

ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్:— 15 రూపాయలకే రేడియో తయారుచేయు విధానాన్ని తెలిపేందుకు 117 బొమ్మలతోను క్రొత్తవారికి రేడియో ఎలెక్ట్రిక్ వర్కుషాపు నడిపేపద్ధతిని సూచించే పుస్తకం వెల రు 7/-

పరిశ్రోత్ర గృహపరిశ్రమలు:— క్రొత్తగా పరిశ్రమలు యింగు సంపాదింపదలచుకొన్నవారికి 632 పేజీలలో 203 నమూనాలతో ముడిసరుకులను సంపాదించి ప్రభుత్వ సహకారం పొందే పద్ధతులపై పరిశ్రమలనడిపి సామాగ్రిని తయారు పర్ చేజిసిస్టంమీద పొంద ధనార్జన చేసేవివరాలు గల పుస్తకం వెల రు 10/-లు. పోస్టేజి రు 1-50 అదనం.

రు 4-50 లకు డ్రాయింగ్ పెయింటింగ్ విషయాలు' రు 4/-లకు టైలరింగ్ విషయాలు, రు3/-లు ఫొటోగ్రాఫీ విషయాలు, రు 4/- లు సబ్బులు తయారు విధానము, రు 4-50 మోటారు మెకానిజం పుస్తకాలు దొరకును. పోస్టేజి రు 1-25 అదనము.

ఉత్తర ప్రత్యుత్తరాలు యింగ్లీషులో.

Sulekha Book Depot (8) Phepale, Aligarh.

నమూనా పుస్తకాలు.

ముప్పది రూపాయల ఖరీదుగలవి పదిరూపాయలకే!

ముద్దుమర్మం	రు 3
కాగలింతలు	రు 3
మొదటిరాత్రి	రు 3
పెండ్లికోజా	రు 3
సౌందర్యచిత్రాలు	రు 3
కొక్కోకశాస్త్రం	రు 3
ప్రేమకథ	రు 3
నగ్నజీవితం	రు 3
సంతాననిరోధం	రు 3
ప్రేమకథలు	రు 3

పది పుస్తకాలు పదిరూపాయలకే! పోస్టేజి రు 2/- అదనం

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

Sulekha Book Depot (12) Aligarh.

వైట్ రాణి ఫేస్ క్రీము.

రు 4-94 లకు ఒక్కబుడ్డి. పూర్తివాడకానికి 2 బుడ్లు ప్యాకింగ్ పోస్టేజి ఫ్రీ, దానిని వాడి నల్లనివారు ఎర్రనివారుగా మారవచ్చును. ఫలితం గ్యారంటీ.

షబాబ్ బ్యూటీ క్రీం (ఆడవారికి మాత్రం)

2 బుడ్లు రు 9-88 లు ఖరీదు ఖర్చుతో - వాడి మీ దేహానికి అందము గట్టితనము సంపాదించుకొని జీవితాన్ని సుఖప్రదం చేసుకోండి.

Sangam Trading Co.,
Phepale, Aligarh.

బంగారం — బంగారం.

రు 2-50 లకు 1 తులము.

రు 7-0 లకు 3 తులములు.

రు 15-0 లకు 6 తులములు.

రు 20-0 లకు 12 తులాలు. పొంది లాభము సంపాదించండి. నిజమైన బంగారంలాంటి మా బంగారంతో అన్ని నగలు చేయించుకోవచ్చును. అనేకమంది మన్నన లందుకొన్నది.

3 తులాలు కొన్నవారికి వెంట్రుకలు నల్లపరిచేమందు. రెండుబుడ్లు ఉచితము.

Sangam Trading Co.,
Phepale, Aligarh.

మీ వయస్సు తెలుపుతూ రు 1-50 పంపిన రకరకాల పోజుల్లో బొమ్మల అల్బమ్ పంపబడును.

నిత్యావసరాలైన రకరకాల రబ్బరు సామానులు తొమ్మిదింటిని రు 5-25 లకే పంపబడును.

పెండ్లిఅయిన వారికి మాత్రమే రు 20/-లు మనియార్డరు పంపిన వివిధనమూనాలతో పెండ్లిప్రథానాలు పంపబడును.

Sulekha Book Depot (P)
Phepale, Aligarh.

ది నెల్లూరు డిస్ట్రిక్టు లారీఓనర్సు అసోసియేషన్
రిజిష్టర్ నెం 10/60 నెల్లూరు.

ప్రకటన.

ఆర్యా!

పై సంఘము జనరల్ బాడీ 5-12-61 తేదీన సంఘ ఆవరణలో సాయంకాలము 4-30లకు జరిగి క్రిందివారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనడ మైనది.

1. శ్రీ బి. వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడు.
2. శ్రీ పి. నరసింహస్వామి. బి.ఏ., కార్యదర్శి.
3. శ్రీ అమరా కొండయ్య - కోశాధికారి.

కార్యవర్గ సభ్యులు.

1. శ్రీ యన్. కోటారెడ్డి.
2. శ్రీ జి. వి. రమణారెడ్డి.
3. శ్రీ బి. కృష్ణారెడ్డి.
4. శ్రీ డి. సుబ్బరామిరెడ్డి.
5. శ్రీ యమ్. వెంకయ్యనాయుడు.
6. శ్రీ శీతాళం వెంకటపతి.

పి. నరశింహస్వామి, కార్యదర్శి.



"డన్‌లప్" సమాచారము

కలకత్తానగరం సహాగంజ్‌లో డన్‌లప్ రబ్బరు ఫ్యాక్టరీ [illegible] మహోత్సవాన్ని పూర్తిచేసుకొన్నది. ఇది ఆసియాలోని [illegible] రబ్బరు ఫ్యాక్టరీలలో పెద్దది. [illegible] ఇరువది ఐదు సంవత్సరాలనుండి భారీఎత్తున టైర్లను తయారుచేస్తూ నకరకాల సైజుల్లో 10 కోట్ల టైర్లు ఉత్పత్తి చేసింది. [illegible] యీనాడు దీని ఉత్పత్తి శక్తి అత్యున్నత స్థాయి నందుకున్నది. మోటారుబండ్ల టైర్లతోపాటు, సైకిల్ టైర్లు, ఎద్దుబండ్ల టైర్లు, విమానాల టైర్లు, ట్రాక్టర్లకు పట్టినిక దిపే మోటార్ల టైర్లు యీ ఫ్యాక్టరీలో తయారగుచున్నవి. [illegible] కుషన్ [illegible] బండ్లు, సైకిల్ రిమ్ములు పలురకములైన [illegible] రబ్బరుపరికరములు తయారుచేయుచున్నది. నానాటికి పెరుగుచున్న ఆధునిక అవసరాల కనుగుణంగా ఉత్పత్తి అధికం చేసేనిమిత్తం కొనతన్ని కొత్తవిధానాలు ప్రవేశపెట్టబడుచున్నవి. సహాగంజ్ రబ్బరు ఫ్యాక్టరీలో భారతదేశంలోకల్లా మొదటగా బోయింగ్ విమానానికి వాడే టైర్లు తయారుచేసే పధకం అమలుకాబోవుచున్న.

గత పది సంవత్సరాలలో మోటారుటైర్లు 40% న్నూ సైకిల్ టైర్లు 95% [illegible] సరఫరా చేయబడుచున్నవి. ఈనాడు దేశంలో 60% మోటార్లు టైర్లు 80% సైకిల్ టైర్లు 'సహాగంజ్' ఫ్యాక్టరీద్వారా సరఫరా చేయబడుచున్నవి.

'పెన్యుమ్యాటిక్' టైర్లవల్ల నాటికి నాటుపాళ్ళ రోడ్లు చెడకుండా ఎద్దు బండ్లు రెట్టింపుబరువు మోసే అవకాశం చేకూరినట్లున్నా యినుపచక్రాల బండ్ల కంటే వందరెట్లు బాగా ఉపయోగంలో వున్నటుస్సు యింపీరియల్ కౌన్సిల్ ఆఫ్ ఎగ్రికల్చర్ రీసర్చివారు తెలియజేశారు.

మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో అధికం గావలసిన ఆహారోత్పత్తి దృష్ట్యా నేటికంటే 15 రెట్లెక్కువగా ట్రాక్టర్లు వాడబడవలసివచ్చుటచేత సహాగంజ్ ఫ్యాక్టరీలో 25 రెట్లు ట్రాక్టరు టైర్ల ఉత్పత్తి పెంచబడుచున్నది.

విద్యుత్ పరికరాల తో సాగించబడుచున్న అనేకరకములైన పరిశ్రమలకు [illegible] కావలసిన రబ్బరుసామాన్లు హోస్ పైపులు, రబ్బరు బెల్టులు వగైరాలు తయారుచేసేందుకు నవీనపద్ధతి పై ఆటోమేటిక్ బెల్టు స్పెంబ్లింగ్ మిషన్‌ను ఏర్పాటుచేయడమైనది.

సహాగంజ్ రబ్బరు ఫ్యాక్టరీ యీనాడు అనేకమందికి రబ్బరు టెక్నాలజీలో [illegible] యిస్తోంది, మనదేశంలో వివిధసంస్థలనుండి మనుష్యులను ట్రెయినింగ్ నిమిత్తంతీసుకొనుటే కాకుండా పాకిస్థాన్, థాయిలాండ్, ఆఫ్ఘనిస్థాన్, బర్మా మొదలగు దేశాలనుండి కూడా విద్యార్థులు వచ్చి యిచట విద్యాభ్యాసం చేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశము జరిగినప్పుడు, ఉద్యోగుల ప్రతినిధుల అభిప్రాయాలను విని, ఉద్యోగుల జీతాల పెంపుదలను గూర్చి చర్చించారు. హైదరాబాద్ నగరంలో వివిధ మార్గాలలో తిరిగేందుకుగాను పది డబుల్ డెక్ బస్సులను కేరళనుండి కొనేందుకు కార్పొరేషన్ ఆలోచిస్తుందని వార్త.

♦ ♦ ♦

ఆర్. టి. సి. వారు వరంగల్ హైదరాబాద్ మధ్య డీలక్స్ బస్సులు సర్వీసుకు బదులు ఎక్స్‌ప్రెస్ సర్వీసు డిసెంబరు 1 వ తేదీ నుండి నడుపుతున్నారు. యివి తొమ్మిది స్టేజిలలో మాత్రమే ఆగును. వరంగల్ హైదరాబాద్‌ల మధ్య చార్జీ రు 5 లు మాత్రమే.

♦ ♦ ♦

యిటీవల పాట్నాలో జరిగిన 26 వ అఖిలభారత రోడ్ కాంగ్రెస్ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అస్సాం చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. బారువా రోడ్లనిర్వహణకు ప్రత్యేక బోర్డు నెలకొల్పాలని అన్నారు.

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్‌లోని రోడ్ రవాణా తృతీయప్రణాళికాంతమునకు జాతీయకరణ పూర్తి కాగలదు. అప్పుడు 20 వేల మంది పనిచేస్తూ 3 వేల బస్సులు రోజుకు 3,64,000 మైళ్ళు తిరుగుతూ వుంటాయి.

♦ ♦ ♦

మూడవ పంచవర్షప్రణాళికంతటకు రైల్వేల అభివృద్ధికి కేటాయించిన 940 కోట్ల రూపాయలు 3 సంవత్సరాలలోనే కార్యక్రమ త్వరిత గతికి ఖర్చుచేసేందుకు రైల్వే బోర్డుకు ప్లానింగ్ కమీషన్ అనుమతిని యిచ్చింది.

♦ ♦ ♦

ప్రయాణీకుల బస్సుల విషయమై ఆసియా దూర ప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం ఐదురోజులపాటు మద్రాసులో జరిపిన సదస్సులో మోటారుబండ్ల వేగం గంటకు 60 కిలోమీటర్లుగా అమలుజరపాలని, మోటారు డ్రైవర్ల వయః పరిమితి 50 సంవత్సరాలుగా ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వాలకు సిఫారసుచేసింది.

♦ ♦ ♦

గుడివాడ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించటానికి ప్రజల సహకారంవుంటే తప్పక తాను ఏర్పాట్లుచేయగలనని రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రామ్ తెలియజేశారు. గుడివాడ రైసు మిల్లర్ల వినతిపత్రానికి సమాధానమిస్తూ అవసరం లేనిదే వ్యాగన్లు రిజిష్టరుచేయటం జరుగుతున్నందువలన తోటివారిని యిబ్బందిపరచటమే కాకుండా ప్రజాప్రభుత్వపు విధినిర్వహణలో ఆటంకాలు కల్పిస్తున్నారని అన్నారు. శ్రీ జగజీవన్ రామ్ గుడివాడ భీమవరం బ్రాడ్ గేజ్ లైను తెరవటానికి వచ్చారు.

♦ ♦ ♦

క్రొత్త పద్ధతులపై ట్రంక్ టెలిఫోను సౌకర్యాన్ని కలిగించేనిమిత్తం హైదరాబాద్ విజయవాడల మధ్య రెండు సర్క్యూట్లను, విజయవాడ గుంటూరు మధ్యఒక సర్క్యూటును అదనంగా ఏర్పాటుచేశారు. దీనివల్ల వరంగల్, విజయవాడ, హైదరాబాద్, నిజామాబాద్‌లోని టెలిఫోన్ వినియోగదార్లు ఆపరేటర్ల సహాయం లేకుండానే డయిల్ చేసి ట్రంకుకాల్సు మాట్లాడవచ్చును.

♦ ♦ ♦

ఫోను : 1111 పోస్టుబాక్సు : 399 తంతి : "ఎవర్‌గ్రీన్"

మా ఖాతాదారులకు, అభిమానులకు నూతన సంవత్సర అభినందనలు

విల్లీసు జీపు, మిలిటరీ జీపు అండ్ ల్యాండ్‌రోవర్

కార్ల స్పేరుపార్టు స్పెషలిస్టులు

రాజా మోటార్ స్టోర్సు

ప్రకాశంరోడ్డు :: గవర్నరుపేట

విజయవాడ-2

మా ఖాతాదార్లకు సంక్రాంతి అభినందనలు

సి. ఎస్. టి. నెం. 1132/6-7-58.

ఓ. బి. రాంప్ ఆటో స్టోర్సు

హెడ్డాఫీస్ :
గవర్నరుపేట.
విజయవాడ-2.
ఫోన్ నెం. 697.

బ్రాంచి ఆఫీస్ :
విజయపురి (సౌత్)
నాగార్జునసాగర్ డామ్
ఫోన్ నెం. 24

టాటా మెర్సిడిజ్ బెంజ్, కె. యి. డబ్లియు డాడ్జి, లేలాండ్, కామెట్ డాడ్జి, ఫోర్డు, జీప్ మొదలగు మోటారు బండ్ల సామానులు ప్రత్యేకముగా సప్లయి చేయబడును.

గవర్నమెంటు డిపార్టుమెంట్లు మోటారు బండ్లకు అన్నిరకముల సామానులు సప్లయి చేయబడును.

గ్రాము : 'పార్సిల్స్' ఫోను :

మా అభిమానులకు, ఖాతాదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు!

శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్టుసు

(రిజిష్టర్డు)

గూడ్సు అండ్ పార్సిల్ సర్వీస్

హెడ్డాఫీసు : బ్రాంచీలు :

గోవాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2. తారాపేట, విజయవాడ-1.

16/1 4 మెయిన్ రోడ్డు, న్యూతరగ్గుపేట, బెంగుళూరు-2.

అతిత్వరలో హైదరాబాద్

హైదరాబాద్-విజయవాడ-బెంగుళూరుల మధ్య డైలీ పార్సిల్ సర్వీసు నడుపబడుచున్నది.

ఫోన్ : 1259. గ్రాము : "ప్రెసిషన్"

నూతన సంవత్సర సందర్భమున హృదయపూర్వక అభినందనలు

ఇదే సందర్భమున మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారిచే బాష్, మైకో లైసెన్సు బాష్‌కు విజయవాడలో సర్వీస్ ఏజంట్లుగా నియమింపబడినామని తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

బాష్, మైకో, లైసెన్సు బాష్ పార్టులు మావద్ద లభించును.

దుర్గా డీసెల్ హౌస్

(రిజిష్టర్డు)

గోపాలరెడ్డిరోడ్డు :: గవర్నరుపేట

విజయవాడ-2

Edited, Printed and Published by J. Bhaskara Rao, Ravaana Samaachar, Congress Office Road, Vijayawada-2 and Printed at Graama Swarajya Press, Vijayawada-2
Wrapper Printed at Sri Sarada Press, Vijayawada-2.